# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 15 సంచిక : 283 శనివారం 30-05-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## ప్రొఫెసర్ నాగేశ్వర్ కాన్ఫరెన్స్‌ను ఖండించిన జనసేన పార్టీ

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి పట్టణం ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ నాగేశ్వర గావ్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ను ఖండిస్తూ ఆడ్ హాక్ కమిటీ మెంబెర్ మాయ రమేష్,జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్ నాయకత్వంలో నాగేశ్వర్ రావు సొంత మండలమైన మందమర్రి మండలం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్, నాయకులూ,పిట్టల సుధాకర్, వొడ్డనల హరీష్, ఎర్రోజుల సదానందం,మేకల పవన్ కళ్యాణ్, ముక్తా అవినాష్ ఐటీ కోఆర్డినేటర్ పార్టీ నాయకులు, పలువురు, పాల్గొన్నారు.

## మహిళా శక్తి వారోత్సవాలు.. అగ్రంపాడులో నూతన అంగన్ వాడీ భవనం ప్రారంభం..

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండలం అగ్రం పాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన ప్రారం భోత్సవం అత్యంత ప్రతిష్టా త్మకంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహిళా శక్తి వారోత్సవాల' సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నూతన భవనాన్ని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షు లు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్యా వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు పట్టుకొమ్మలని అన్నారు. మహిళా శక్తి సాధికారతకు మరియు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అన్ని వసతులతో కూడిన ఈ నూతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు.నూతన భవనం లోకి ప్రవేశించిన అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి చిన్నారులను తమ ఒడిలోకి తీసుకుని పలక, బలపాలు అందించి అక్షరాలు రాయిం చారు. చిన్నారులకు స్వయంగా అక్షర పాఠాలు నేర్పిస్తూ వారిని ఆశీర్వదిం చారు. అనంతరం కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను, పౌష్టికాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## రక్త, నేత్ర, అవయవ, శరీర దానానికి మేము సిద్ధం

### డోమ్నిక్స్ స్కూల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆదర్శ నిర్ణయం

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**



మందమర్రి పట్టణంలో 20 ఏళ్ళ కిందట ఒకే గదిలో కూర్చొని పాఠాలు విన్న విద్యార్థులందరు ఒక్కటయ్యారని తమ చిన్ననాటి తీపి గురుతులు నెమరేసుకున్నారు. తమకు పాఠాలతో పాటు, విలువలు, సమాజం పట్ల అవగాహన నేర్పి తాము జీవితంలో చక్కగా స్థిరపడడానికి దోహదం చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు,ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఉపాధ్యాయుడు సి.బాబ్జి సూచన మేరకు తాము, తమ కుటుంబంలో అకాల మరణం చెందినట్లయితే తమ దేహాలు చెత్తలో కలవకుండా తమ అవయవాలు, నేత్రాలు, శరీరాలు దానం చేస్తామని, నిరంతరం రక్తదానం చేస్తామని ప్రతినబూని చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారంనాడు పాత బస్టాండులో తమ పూర్వ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు,ఉపాధ్యాయులు విజయ్,కుమార్,బాబ్జి,అంజద్,రాజేందర్,హకీమ్ లను ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## శివుడు సకలానికి ఆది పురుషుడు..

### విశాఖ శారదా పీఠాధిపతి..శ్రీ శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

శుక్రవారం ఉదయం 8 :00 గంటలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దేవాదాయ,ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆహ్వానం మేరకు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న సరస్వతి నదికి అంత్య పుష్క రాలు జరుగుతున్న వేళ విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి వరంగల్ నగరానికి విచ్చేసిన స్వామివారిని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతా రావు గృహం దగ్గర మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన పల్లి వినోద్ కుమార్, వద్దిరాజు గణేష్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, వేయి స్తంభాల దేవాలయం కార్యనిర్వాహణ అధికారి డి.అనిల్ కుమార్, వేద పండితులు నాగిళ్ల షణ్ముఖ శర్మ,గంగు మణికంఠ శర్మ, శ్రీ వత్సవ చార్యులు తదితర వేద పండితులు ఉన్నారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా స్వామివారు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ఈ చరాచర జగత్తులో ఏది కనబడుతున్నా ఎలా కనబడుతున్నా అదంతా శివుని ఆజ్ఞ మేరకే సంభవి స్తుంది. శివుడు సకలానికీ ఆది పురుషుడు అందరు దేవత లకూ ఆయనే ప్రభువు ఆయన ఆజ్ఞ లేకపోతే గాలి కదలదు, వాన పడదు చీమైనా కుట్టదు,నిప్పయినా వెలగదు. ఇది పరమ సత్యం ఆయనే మరో మూర్తి అయిన శ్రీ మహా విష్ణువు కూడా. ఆయన సహకారంతోనే హరి అవతా రాలు ధరించాడు. పుత్రుల్ని కన్నాడు. ఆయుధాలు పొందాడు. దృష్ట శిక్షణ చేయ గలుగుతాడు.

ఇది స్వయంగా శ్రీకృష్ణుడే బ్రహ్మాండ పురాణం లో, పేర్కొన్నారని శివ పరమా త్మ కోపరూపం కాళిక యుద్ధ రూపం దుర్గాదేవి బోగరూపం, భవానీ దేవి ధర్మరక్షణ దుష్టశిక్షణకై అవతరించిన పురుష రూపమే విష్ణువు అని శ్రీహరి తన అవతారాన్ని ప్రకటించుకు న్నాడు.



ఈ విషయాన్ని చాలా పురాణాలు పేర్కొన్నాయని . అందులో దేవి భాగవతం ఒకటి. భిన్నత్వం లో ఏకత్వం సృష్టి అంతట ఉంది. ఈ సృష్టిలోని సూర్యచంద్రులు నక్షత్రాలు మేఘాలు నీరు భూమి సమస్తం ఒకే పదార్థంతో తయారయింది. ఆ ఒక్కదానికే శివం అని పేరు. జీవమున్న ప్రతి వస్తువులోనూ శివతత్వం ఉంది. అటువంటి శివతత్వం అనుభవంలోకి తెచ్చుకోవాలంటే ధ్యానరూప చైతన్య స్థితిని సాధించాలి. శ్రీ వైష్ణవంలో 12 మంది ఆల్వార్లు 108 దివ్య దేశాలను కీర్తించినట్లే దైవంలో కూడా 63 మంది నాయనార్లు 276 ఆలయాలను కొనియాడారు. వీటినే పాదల్ పెట్టరా స్థలం శివుడుని కీర్తించిన దివ్య క్షేత్రాలు అంటారు. వీరంతా 6 నుంచి 11 వ శతాబ్దం మధ్యలో జీవించిన వారు. ఆల్వార్లు చూపించిన స్తోత్ర మాలికకు దివ్య ప్రబంధమని పేరున్నట్లే నాయనర్లు అలపించిన శివ స్తుతికి దేవరం అని పేరు 63 నాయనార్లలో సంబంధార్ అప్పర్,సుందరర్, త్రయాన్నీ ప్రధాన నాయనార్లుగా వ్యవహరిస్తారని గుర్తించడం జరిగిందని ఆయన పేర్కొన్నా రు..ప్రతిరోజు భక్తులు ధర్మా చరణ పాటిస్తూ కులాల వారిగా మీ కుల దేవతలను పూజిస్తూ నే ధర్మం కొరకు సమాజ శ్రేయస్సు కొరకు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన ఉపదేశించారు.

## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయమంటే బాల్క సుమన్ ను ప్రజలే తరిమి కొడతారు డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**



రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బాల్క సుమన్ ప్రభుత్వ ఆస్తులను ధ్వజం చేయడానికి బీఆర్ఎస్ కార్యకర్తలను ప్రేరేపిస్తున్నారని ఆయన మాటలను ఖండిస్తున్నామని ప్రభుత్వ ఆస్తులను ధ్వసం చేయమంటే బాల్క సుమన్ ను ప్రజలే తరిమి కొడతారని అన్నారు సింగరేణి కార్మికులతో కోల్డ్ బెల్ట్ ప్రాంతము అభివృద్ధి చెందినదని భారతదేశానికి తలమాణికమైన సిరుల తల్లి సింగరేణి, అలాంటి కోల్ బెల్ట్ ప్రాంత ఓటర్లతో ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్పుగా అధికారంలో ఉండి అవినీతికి పాల్పడి గత ఎన్నికల్లో ఇదే సింగరేణి కార్మికులు నిన్ను ఓడించిన తర్వాత బాల్క సుమన్, దిగజారుడు రాజకీయాలు చేస్తూ సింగరేణి ప్రాంతంలో ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తూ చేసే బిఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి సింగరేణి ఆస్తులను,రైల్వే ఆస్తులను ధ్వంసం చేయాలని కార్యకర్తలు జైలుకు వెళ్లినా కూడా, దానిని ఒక గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తుల్లాగా అనుకోవాలని కార్యకర్తలకు చెడు భావాజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా స్వయంగా తనే ట్రాఫిక్ కోన్ తో,బండరాళ్లతో మినిస్టర్,ఎంపీ కాన్వాయ్ కి అడ్డు తగిలి నానా బీభత్సం చేసి జైలుకెళ్లారు. ఇంత చేసిన ప్రజలు ఏమాత్రం పట్టించుకోవట్లేదని బయటి దేశం నుంచి వచ్చిన తీవ్రవాదుల్లాగా కార్యకర్తలు మారాలని,చెన్నూరు నియోజకవర్గం లో భయానక వాతావరణశీ సృష్టించాలని పథకం ప్రకారమే టిఆర్ఎస్ కార్యకర్తలను ఉసిగొలుపుతున్నారని అన్నారు.చెన్నూరు నియోజకవర్గశీలో మంత్రి వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నందున ఓర్వలేకా ప్రజల యొక్క దృష్టి మార్చాలనే ఉద్దేశంతో మిలిటంట్ కార్యక్రమాలు చేయాలనీ ప్రజల ఆస్తులను ధ్వంసం చేయటానికి కుట్ర చేస్తున్నారని తెలిపారు ఒక ప్రజా ప్రతినిధిగా, విద్యార్థి నాయకుడిగా ప్రజలతో మమేకమై ప్రజల యొక్క కష్టాలను తీర్చటానికి ముందుకి రావాలె గాని, ప్రజల, ప్రభుత్వ ఆస్తుల ను నష్టపరచాలని చూస్తే బాల్క సుమన్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని,ప్రజలను ఇబ్బందుల గురిచేసి, ఎంపీ ఎమ్మెల్యేగా గెలిచి, అవినీతితో ఆస్తులను కూడబెట్టుకున్న బల్కసుమన్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిందని ఇకపై ఎన్నడు కూడా ప్రజా క్షేత్రంలో గెలవలేరని, ఆ నెపంతోనే సిగ్గు లేకుండా ,ప్రభుత్వ ఆస్తులను కాల్చేయాలనీ, కూల్చేయాలని,కోసేయాలని కుట్రపూరిత పనులతో అల్లకల్లోలం సృష్టించాలని ప్రయత్నించే బాల్క సుమన్ కి భవిష్యత్తులో ఇదే సింగరేణి కార్మికులు ప్రజలు నిన్ను తరిమికొడ్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గోపు రాజ్యం ఎర్రబెల్లి రాజేష్ కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, దాముఖ శిరీష రమేష్, ఎల్పుల సత్యనారాయణ, సత్యపాల్, పైడాకుల శ్రీనివాస్, కాసార్ల ప్రకాష్,మేకల సురేందర్, భైర మల్లేష్,నర్రా శ్రీను,మాదాసు రాజ్ కుమార్, నాగుల రాజకుమార్,కుర్మ సురేందర్,ఇప్ప అశోక్,నక్క శ్రీనివాస్, నవీన్, బోనగిరి రవీందర్,మహిళ నాయకురాళ్లు పుష్ప, దీప, సృజన తదితరులు పాల్గొన్నారు.

## మండలాధికారులతో ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి..

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండలంలోని ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గడ్డం సోమారెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాలకు సంబంధించిన ఉపసర్పంచ్ లు ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో రామచందర్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది. గ్రామాల అభివృద్ధి విషయంలో కానీ పాలన అంశాలలో కానీ సానుకూలంగా స్పందించి అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో విన్నవించుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బాల్సాని ప్రణయ్ గౌడ్ , బాణావత్ శ్రీనివాస్ నాయక్,తోట రాజు, వంగ పోతయ్య, కుచనపల్లి శ్రీనివాస్ లు ఉన్నారు.





## ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే మాధవరం

**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి, (కూకట్ పల్లి)**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరత్ నగర్ హెచ్.ఐ.జి వద్ద 14 లక్షల రూపాయలతో నూతన పైప్లైన్ కొరకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాది అని ...గతంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిదులు కొరత లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతినిత్యం ఏదో ఒకచోట శంకుస్థాపన నిర్వహించేవారుమని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండున్నర సంవత్సరాలైనా కూడా నియోజకవర్గానికి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం లేదని.. అరకొర నిధులతో అభివృద్ధిని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తామని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని అఖండ మెజారిటీతో మూడుసార్లు గెలిపించిన ప్రజల రుణం ..ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా సరే ఓర్చుకుని ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బిక్షపతి.. బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





## అంతు చూడటానికే రాజకీయంలోకి వచ్చా..

### డబ్బులు ఖర్చు పెట్టుకుని పదవులు పొందా.. మండలంలో ఓ ఉప సర్పంచు చిందులు

**(ప్రత్యక్ష సాక్షి, అచ్చంపేట)**

ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలి. అంతేగాని సమస్యగా ప్రజాప్రతినిధి మారకూడదు. ఉప్పునుంతల మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఉప సర్పంచు అంతు చూడటానికే రాజకీయాల్లోకి వచ్చానని బహిరంగంగా వార్తల్లోకి ఎక్కుతున్నాడు. గ్రామంలోని ఓ కుటుంబం అంతు చూడటానికి డబ్బులు ఖర్చుపెట్టి వార్డుమెంబర్ అయ్యానని... మరిన్ని డబ్బులు ఖర్చు పెట్టి ఉప సర్పంచు పదవి పొందానని తనను ఎవ్వరూ ఏమీ చేయలేరనే ధీమాతో ఆయన చిందులు వేస్తున్నాడు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బాధ్యతాయుతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు వెళితే నాకు తెలియకుండా పారిశుద్ధ్య పనులు చేయవద్దని హుకూం జారీ చేస్తున్నాడు. ఇటీవల అకాల వర్షానికి ఈదురు గాలులతో చెట్ల కొమ్మలు విరిగి గ్రామ నడిబొడ్డున విరిగిపడ్డాయి.

మరి కొన్ని కొమ్మలు చెట్లపై ప్రమాదకరంగా వ్రేలాడుతున్నాయి. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి, ఎంపీడీఓ దృష్టికి సామాజిక బాధ్యత కల్గిన వ్యక్తి తీసుకెళ్లగా... ఆయన సన్నిహితులకు, కుటుంబ సభ్యులకు ఆ ఉప సర్పంచు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని వివిధ దినపత్రికల్లో ప్రచురితం అవ్వగా... విలేకరులపై కూడా ఆయన చిందులు వేస్తున్నాడు.

ఆ ఉప సర్పంచు వెకిలి చేష్టలకు పలువురు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. మండల స్థాయి అధికారులే గ్రామానికి వచ్చి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అంతవరకు ఆ పనులను ముట్టుకోవద్దని పంచాయతీ కార్యదర్శిని సైతం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిసింది.

మండల స్థాయి అధికారులకు సమాచారం అందించిన వ్యక్తిని దుర్భాషలాడుతున్నాడని, అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలోకి వచ్చి చీకటి వ్యాపారాలు చేసే ఇలాంటి ప్రజాప్రతినిధులపై ఎమ్మెల్యే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేకుంటే పార్టీకే నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పార్టీ కార్యకర్తలు నెత్తి పట్టుకుంటున్నారు.

# ఉద్యమకారుల ఫోరం సదస్సును విజయవంతం చేయండి

## టియూఎఫ్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

ఈ నెల 31న ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించనున్న "తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సదస్సు"ను విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వం నియమించిన 'కేకే కమిటీ' సభ్యులు హాజరుకానున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కోసం జీవో నెంబర్ 679 విడుదల చేసి, ప్రత్యేకంగా 'కేకే కమిటీ'ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి తగిన విధంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫోరం పరిధిలోని 33 జిల్లాల్లో పదవీ బాధ్యతలు తీసుకున్న ఉద్యమకారులు, ఉద్యమ మహిళలు, జిల్లా, మండల స్థాయిల్లోని ముఖ్య నేతలు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అంతర్జాతీయ మైనింగ్ సదస్సుకు తాడిచెర్ల మైన్ వైస్ ప్రెసిడెంట్.... ప్రభాకర్ రెడ్డి

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

తాడిచెర్ల కోల్ బ్లాక్-01 ఓపెన్ కాస్ట్ మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అంతర్జాతీయ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. చైనాకు చెందిన ప్రముఖ మైనింగ్ యంత్రాల తయారీ సంస్థ 'లిగాంగ్' ట్రక్స్ అండ్ మిషనరీ కంపెనీ నిర్వహించనున్న భారీ సెమినార్‌లో ఆయన పాల్గొననున్నారు. వైస్ ప్రెసిడెంట్‌తో పాటు తాడిచెర్ల మైన్ పిట్ ఇంజనీర్ కిషన్ కూడా ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు హాజరవుతున్నారు. మైనింగ్ రంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికత, ఆధునిక యంత్రాల వినియోగంపై ఈ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో చైనా వెళుతున్న ప్రభాకర్ రెడ్డి, కిషన్‌ల విదేశీ పర్యటన ఘనంగా విజయవంతం కావాలని మైన్ సియస్ఆర్ సూపర్వైజర్




బొబ్బిలి నరేష్ ఆకాంక్షించారు. వారితో పాటు నారమల్ల నరేష్, నారమల్ల నవీన్, ఇందారపు రజాక్, రావుల రాహుల్‌లు అధికారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపరితల గనికి విస్తరణకు స్థలం సేకరణ..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి ఏరియాలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా సమాన విస్తీర్ణంలో పరిహార అటవీ పెంపకం కంపెనిస్టరీ ఆపరేషన్ చేపట్టుటకు అటవీయేతర భూమి కేటాయింపుపై డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐ ఎఫ్ ఎస్ సింగరేణి అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. ఈ పరిహార అటవీ పెంపకానికి అనుకూలంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఉపరితల గని డంప్ యార్డ్ కోసం సింగపూర్ గ్రామంలో సింగరేణి సంస్థ సేకరించిన డంప్ ను ప్రతిపాదించారు. ఆ భూమి భౌగోళిక స్థితి, విస్తీర్ణం, మట్టిగుణాలు, నీటి లభ్యత, చేరుకునే సౌకర్యాలు, భవిష్యత్ అటవీ అభివృద్ధి అవకాశాలు వంటి అంశాలను అధికారుల బృందం, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ యన్.రాధాకృష్ణ సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించడం జరిగింది. పరిశీలన అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. అవసరమైన ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి సంస్థ గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తూ చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం మాత్రమే పనులు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి యల్ ప్రసాద్, డీజీఎం సర్వే దేశాయ్, ఆర్కే ఓ సి మేనేజర్ పంకజ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్, ఇతర ఉన్నతాధికారులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రించే బోర్డులు ఏర్పాటు చేయాలని వినతి..

**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

జిల్లావ్యాప్తంగా అన్నిప్రైవేటు పాఠశాలలో నర్సరీ టు టెన్త్ క్లాస్ వరకు ఫీజులు నియం త్రించే బోర్డులు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల నాయ కులు దొగ్గలి శ్రీధర్, నారోజు రాకేష్ చారి , క్రాంతితో కలిసి ఉన్నత విద్యాధికారిని ఏడి మాధవి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించే బోర్డులు ఏర్పాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు అడ్మిషన్ల ఫీజు, సంవత్సర టర్మ్ ఫీజు చెల్లించే విధాన ప్రక్రియ సులభంగా ఉంటుందని వారు తెలిపారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో అధికారి పార్టీకి చెందిన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలలో



ఫీజుల దోపిడీ గురించి ప్రస్తావించి దానిని అరికట్టే విధంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారని ఉన్నత విద్యాధికారినికి వారు గుర్తు చేశారు.

# టీబీ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా 130 మందికి చాతి పరీక్షలు..



**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో శుక్రవారం గర్రెపల్లి పీహెచ్సీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో , గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ సహకారం తో అధునాతన ఎక్స్ రే పరికరం తో ఛాతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సుమారు 130 మంది గ్రామ ప్రజలకు పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్, వార్డు సభ్యులు ఎర్రం రమణారెడ్డి, గుడాల మారుతి, న్యాతరీ అరవింద్, ఎర్రం రమ్య, మాజీ వార్డు సభ్యులు రమణాచారి, సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సంతోష్, ఏఎన్ఎం లు షబానా, భూలక్ష్మి, ఆశలూ ప్రమీల, కవిత, జమున, స్వరూప, సరోజన, హెచ్ ఏ రాజేశ్వర్ రావు, పి హెచ్ ఎన్ భారతి, అనిత, ఎక్స్రే టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొనారు.


# దేవాలయ అభివృద్ధికి విరాళం అందించిన రేగొండ దంపతులు..

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి రెండు లక్షల రూపాయల విరాళం అందించిన విజయ హాస్పిటల్ అధినేత రేగొండ రాజేష్ ప్రియాంక దంపతులు ఒక ప్రత్యేక కార్యక్రమంలో రెండు లక్షల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో విడిసి గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దమనుషులు పాల్తేపు రాజారెడ్డి, అంతడుపుల గంగాధర్, మారు శేఖర్, రమేష్, లక్ష్మణ్, నరేష్, క్రాంతి, తదితరులు ఉన్నారు.




# సమాజసేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

**సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మన జిల్లాని మనం అభివృద్ధి పరుచుకుందాం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద కార్పొరేట్ సంస్థలు, వ్యాపార వేత్తలు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .ఈరోజు ఒక సామాజిక అంశం గురించి మాట్లాడడానికి కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో చర్చించడం జరిగింది. కిరాయి ఇండ్లలో ఉన్నప్పుడు ఎవరైనా చనిపోతే ఇంటి ఓనర్లు శవాన్ని ఇంట్లో పెట్టడానికి ఒప్పుకోక పోవడంతో కిరాయిదారులు నానా బాధలు పడుతున్నారని ఆ ఇబ్బంది ని గమనించి ప్రముఖ వ్యాపార వేత్తలు పి. ఎన్. మూర్తి , మహేంద్ర కపూర్ , డాక్టర్ అనితా రెడ్డి ఇతర వ్యాపారస్తు లు, అందరూ కలిసి సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద పద్మాక్ష మ్మగుడి దగ్గరలోని స్మశాన వాటికలో స్థలం చూపిస్తే ఉచితంగా బిల్డింగ్ కట్టి ఇస్తా మని తరువాత మెయింటెనెన్స్ కూడా చేస్తామని ముందుకు రాగా నాయిని రాజేందర్ రెడ్డి అభినందించి, వెంటనే ఎంతో చొరవతీసుకుని కలెక్టర్ చాహత్



వాజ్ పెయ్ వద్దకు స్వయంగా తీసికొని వెళ్లి చర్చించడం జరిగింది , కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి అభినందించారు, ఇది నిజంగా ఇది బర్నింగ్ సమస్య అని, దీనివలన ఎందరో వేదనను తగ్గించిన వారం అవుతామని అన్నారు, ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచిస్తే జిల్లా అభివృద్ధి లో హన్మకొండ జిల్లా ముందుం టుందని తొందరలో స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్,డాక్టర్ అనితా రెడ్డి, పి. ఎన్. మూర్తి గా,మహేందర్ కపూర్ తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సర్వ సభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన ఎండి. రహీమున్నిసా, ఎండి. మాషుఖ్, బూర్ల లత, గన్ను నర్సింహులు లకు మున్సిపల్ కమిషనర్ నియామక పత్రాలను అంద జేశారు. అనంతరం నూతన కో ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ల సంఖ్య కో ఆప్షన్ సభ్యులతో కలిపి 18 నుండి 22 కు పెరిగిందని అన్నారు. కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు కౌన్సిల్ లో ఓటు వేసే హక్కు తప్ప కౌన్సిలర్లకు ఉండే అన్ని హక్కులు ఉంటాయని తెలి పారు. కౌన్సిలర్లకు, నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు జూన్ 15వరకు ఒక్కో వార్డుకు 10లక్షలు మంజూరు చేయను న్నట్లు ప్రకటించారు. వెంటనే మీమీ వార్డులలో అవసరమైన పనులను గుర్తించి ప్రతిపాద నలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలి టీకి మున్సిపల్ ఎన్నికల జరగక ముందే 50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అలాగే 8కోట్ల జనరల్ ఫండ్ ఉందని తెలిపారు. ఒకప్పుడు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితి నుండి ఇప్పుడు దాదాపు 60 కోట్ల నిధులతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఉందని వెల్లడిం చారు. మున్సిపాలిటీ సిబ్బందికి ప్రతీ నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

చట్టవ్యతిరేక చర్యలకు పాల్ప డుతూ, సాధరణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణితో వుండాల ని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. నెల వారి నేర సమీక్షా సమావేశంలో భాగం కిట్స్ కళాశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వ హించే రౌడీ షీటర్లకు నిర్వహిం చే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజర్ కావాలని. ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతం గా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనఖీ చేయాల్సి వుంటుంది. ఇదే సందర్భంగా వారి స్థితిగతులపై కుడా ఆరా తీయాలని, తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని,నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని, ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మూయించవలసిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని,రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ వుండే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలిం గ్ నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు




సైతం స్థానిక పోలీసులు సేకరించాలని పోలీస్ కమిషనర్ అధికారుల ను అదేశించాను.

అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉండాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని,ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో పెట్రొలింగ్ వాహనాల పని తీరును అధికారులు సమీక్షా జరపాలని,మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లేనని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు,నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు,బాల స్వామి, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# దేవాలయ అభివృద్ధికి విరాళం అందించిన రేగొండ దంపతులు..

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి రెండు లక్షల రూపాయల విరాళం అందించిన విజయ హాస్పిటల్ అధినేత రేగొండ రాజేష్ ప్రియాంక దంపతులు ఒక ప్రత్యేక కార్యక్రమంలో రెండు లక్షల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో విడిసి గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దమనుషులు పాల్తేపు రాజారెడ్డి, అంతడుపుల గంగాధర్, మారు శేఖర్, రమేష్, లక్ష్మణ్, నరేష్, క్రాంతి, తదితరులు ఉన్నారు.



# కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు, సివిల్ సప్లై డిటి రవీందర్ రెడ్డి తండ్రి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు , అలాగే నరసయ్య తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, లావణ్య , నాయకులు, సింగిల్ విండో ఛైర్మెన్ లు గడ్డం మహిపాల్ రెడ్డి , జూపల్లి సందీప్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# జంతు సంబంధ పాలను తాగలేరా..?

## అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!



పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు కూడా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు కూడా ఉన్నాయి.


**బాదంపాలు..:** వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**సోయాబీన్స్ పాలు..:** సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని కూడా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో కూడా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి కూడా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

**ఓట్స్ పాలు..:** గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇలా జంతువులు పాలు పడని వారు లేదా ఆ పాలు అంటే ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు



ఇప్పటి తరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి.

స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది.

ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి.

చెడు తిళ్లు: కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ, సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే.


చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.

పరిష్కారాలివి: పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే 20 20 20 నియమాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి.

పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. క్యారెట్లు, పాలకూర, టమాటా, చిలగడదుంప, బాదం, వాల్‌నట్స్ మొదలైన వాటితో కూడిన పోషకాహారం పిల్లలకు తినిపించాలి. కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంలో తిప్పుతూ ఉండమనాలి. చేతులతో కళ్లను సున్నితంగా మసాజ్ చేయాలి. పిల్లలకు రోజుకు 8 నుంచి 10 గంటల నిద్ర తప్పనిసరి. గాఢమైన నిద్రతో కళ్ల అలసట తగ్గుతుంది. చూపు చక్కగా ఉంటుంది.

# ఉల్లికాడలతో సూప్ తయారు చేసి తాగితే..

## ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయంటే.. ఆశ్చర్యపోతారు..!



ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు కూరల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది.

బీపీ నియంత్రణలో..: ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది. కాబట్టి తరచూ వీటిని తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి ఉల్లికాడలు ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటి జ్యూస్‌ను సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి..: దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో తయారు చేసే సూప్‌ను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఆయా సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. ఉల్లికాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను కూడా శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఉల్లికాడల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో రోగాల నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఉల్లికాడలను తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాదని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

క్యాన్సర్ రానీయవు..: ఉల్లికాడల్లో పెక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఉల్లికాడల్లో క్వర్సెటిన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే అధికంగా బరువు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా ఉల్లికాడలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# అతి చల్లని నీరు అనారోగ్యదాయకం!



ఎండల్లో చాలామంది చల్లని నీరు తాగడానికే ఇష్టపడతారు. అయితే ఈ రోజుల్లో అందరూ అతి చల్లటి నీటి కోసం ఫ్రిజ్‌లో భద్రపర్చిన నీళ్లనే ఎక్కువగా ఎంచుకుంటారు. ఇది బాగా చల్లగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని చాలా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

మలబద్ధకం : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల మలబద్ధక సమస్య వస్తుంది. ఎండ నుండి నీడకు వచ్చిన వెంటనే ఈ నీరు తాగినప్పుడు పేగులు కుంచించుకుపోతాయి. పొత్తికడుపు నొప్పి ఏర్పడుతుంది. తద్వారా మలబద్ధకం, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు.


గుండె వేగంపై ప్రభావం : వేసవి కాలంలో ఫ్రిజ్ నీటిని ఎక్కువగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. ఇది గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా చెడు ప్రభావం పడుతుంది.

తలనొప్పి రావొచ్చు : ఫ్రిజ్ నీరు ఎక్కువసార్లు తాగడం వల్ల బ్రెయిన్ ఫ్రీజ్ సమస్య కూడా వస్తుంది. ఈ నీరు నరాల్లోకి చేరిన వెంటనే మెదడుకు సందేశాలు పంపుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది తలనొప్పి సమస్యను కలిగిస్తుంది.

శక్తి తగ్గుతుంది : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల జీవక్రియ వ్యవస్థ మం దగించి, కొవ్వునుసరిగ్గా విడుదలచేయలేరు. కొన్నిసార్లుఇది బలహీ నత, అలసటను కూడా కలిగిస్తుంది. కాబట్టి ఫ్రిజ్‌లో చల్లబడిన నీటి కంటే మట్టి కుండల్లో చల్లబడిన నీటిని తాగడం మంచిది.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?

## అయితే ఈ ఆహారాలను తినండి..!



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సనైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు.

బాదంపప్పు..: వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పునురాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.

నారింజ పండ్లు..: బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.

చిలగడదుంపలు..: వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను కూడా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను కూడా కచ్చితంగా తింటుండాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి. రోజూ వ్యాయామం చేసేవారు తరచూ చేపలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. కండరాల నొప్పులను తగ్గిస్తాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి. కనుక వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా ఈ ఆహారాలను తింటుండాలి. దీంతో నీరసం, అలసట రావు. నొప్పులు ఉండకుండా జాగ్రత్త పడవచ్చు.

# బాల్యంలోనే.. ఆర్థిక అక్షరాస్యత

నేటితరం తల్లిదండ్రులు.. పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచుతున్నారు. ముఖ్యంగా.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వాళ్లే ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. అయితే, ఇలా పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచడం ఏమాత్రం మంచిదికాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పిల్లలకు బాల్యంనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. లేకుంటే.. భవిష్యత్తులో దుబారాకు మారుపేరుగా నిలుస్తారని హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు అడిగినంత కాకుండా.. తక్కువ పాకెట్ మనీ ఇవ్వండి. ఎక్కువ కావాలంటే.. ఇంటిపనులు చేసి సంపాదించుకోవాలని చెప్పండి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటారు. డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకుంటారు. వారికి పని విలువ, డబ్బు విలువ తెలియడంతోపాటు, క్రమశిక్షణ కూడా అలవడుతుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనం నుంచే పనులు చేయడం నేర్పించాలి. డబ్బు సంపాదించడం ఎంత కష్టమో వాళ్లకు అర్థమయ్యేలా చూడాలి.

పిల్లలకు మామూలు కిడ్డీ బ్యాంకులకు బదులుగా.. గ్లాసుతో తయారైన కిడ్డీ బ్యాంకులను ఇవ్వండి. అందులో జమచేసే డబ్బులు రోజురోజుకూ పెరుగుతూ వారికి కనిపిస్తుంటే.. వారిలోనూ డబ్బులు ఇంకాఇంకా పొదుపు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది.

మీ నెలవారీ ఖర్చులు, ఇంటి బడ్జెట్ గురించి పిల్లలకు చెప్పండి.



మీ సంపాదన, ఖర్చులు, పొదుపు.. ఇలా అన్ని విషయాలను వారితో పంచుకోండి. దీనివల్ల మీ ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చు చేయడం అలవాటుగా మార్చుకుంటారు.

డబ్బులను ఖర్చు పెట్టేముందు.. ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా పిల్లలకు మార్గనిర్దేశం చేయండి. ఏదైనా వస్తువును కొనుగోలు చేసేముందు.. నిజంగా ఆ వస్తువు అవసరమా? లేదా అనేది నిర్ధారించుకోవాలని చెప్పండి. ఈ అలవాటు.. దుబారాను తగ్గిస్తుంది.

అన్నిటికన్నా ముందు.. మీరు మారండి. దుబారా ఖర్చులను తగ్గించుకోండి. ముఖ్యంగా పిల్లలతో కలిసి బయటికి వెళ్లినప్పుడు డబ్బులను ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టకుండా.. పొదుపు పాటించండి. అప్పుడే పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తారు.

# గోపాలపూర్ ఊర చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్‌లోని ఊర చెరువు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్ట నున్న పూడికతీత పనులకు స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు చెరువు సామర్థ్యం పెరిగి వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా వర్షా కాలంలో గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించేం దుకు ఈ పూడికతీత పనులు ఉపయోగపడతాయని పేర్కొ న్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలి పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ప్రజాప్రతి నిధులు, అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదుల ఇళ్లకు మౌలిక వసతులను కల్పించాలి..

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ , తదితర మౌలిక వసతులను కల్పిం చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శు క్రవారం హనుమకొండ జిల్లా కమలా పూర్ మండలం గూడూరు, కమలాపూర్‌లలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయా లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్లకు సంబంధించి మరమ్మతులు పనులు త్వరగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు త్వరగా పంపిణీ చేసే విధంగా మౌలిక వసతులను కల్పించా లని అన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా గూడూరు, కమలాపూర్ సర్పంచ్ లు వనజ, సతీష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, డిఆర్డీఓ మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య దంపతులకు ఘనంగా సన్మానం..



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన ఆకుల నర్సయ్య దంపతులను శుక్రవారం పలువురు ఘనంగా సత్కరించారు. సుల్తానాబాద్‌కు చెందిన నర్సయ్య కరీంనగర్‌లో స్థిర పడి అంచెలంచెలుగా ఎదిగి నేడు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నిమాయకం కావడం, గత రెండు సార్లు 11వ డివిజన్ కార్పొరేటర్ గా నర్సయ్య సతీమణి నర్మద కూడా ఎన్నిక కావడంతో తన సీనియర్‌లు, చిన్న నాటి మిత్రులు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ భాద్యులు శాలువాలతో ఆకుల నర్మద నర్సయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ తనను సత్కరించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉన్నందువల్లే పదవులు వరించాయని అన్నారు. సుల్తానాబాద్ నుంచి వచ్చి ఇక్కడ పదవులు రాడవం చాలా గర్వంగా ఉందని దీనికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సుల్తానాబాద్ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌లు, చిన్న నాటి మిత్రులు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ భాద్యులు కూరపాటి లక్ష్మీనారాయణ, దాసరి రమేశ్, బిత్ర శ్రీనివాస్, పల్ల రమేశ్, కడార్ల శ్రీనివాస చారి, వెనుగంటి శ్యాంరావు, ఎండీ యూనిష్ పాష, సిలివేరి మహేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో మాత్రం శూన్యమే కనిపిస్తోంద ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం పరకాల,నడికూడ మండలా లకు చెందిన సర్పంచులు, ఉ పసర్పంచులతో కలిసి హనుమకొండలోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల దుస్థితి, పార్టీ పరిస్థితు లపై ,సభ్యత్వ నమోదు కార్యక్రమంపై,ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రం లో పాలన పూర్తిగా గాడితప్పిం దన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేత లు ఇప్పుడు వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిరోజూ కొత్త మాటలు చెబుతున్నారే తప్ప అభివృద్ధి కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచాయ ని, పల్లె ప్రగతి, రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారాయని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు నిలిపివేసి సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యా లు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమైందని మండి పడ్డారు. ప్రజాపాలన పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం అసలు ప్రజల సమస్యలపై కనీస చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో ముందుకె ళ్తోందని, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని, రాబోయే రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అప్రమత్తంగా ఉండాలని,పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ మండలాల బిఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలి..

## ఐసిడిఎస్ సూపర్ వైజర్ శోభారాణి

**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్క పేట్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాలలో తొలి వెయ్యి రోజులు బంగారు భవిష్యత్తుకు పునాది అనే అంశంపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ శోభారాణి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు తాగించాలని, శిశువు అభివృద్ధి చెందడానికి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు నవనీత, రామలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా కమలా పూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ (ఈజీఎస్) పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు ప్రతి రోజు ఎంత మంది కూలీలు వస్తున్నారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో క్షేత్రస్థాయిలో కల్పిస్తున్న సౌకర్యాలను గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా వస్తున్నారా అని, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని, రుణాలు తీసుకుంటే సకాలం లో కడుతున్నారా అని కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈజీఎస్ పనులు చేస్తుండగా ఫోటోలు దిగే సమయంలో ఏవైనా ఇబ్బం దులు ఎదురవుతున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఫార్మ్ పాండ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు 480 మంది కూలీలు హాజరవ్వడంపై, ఉపాధి హామీ కూలీలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన తాగునీరు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులు కల్పించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు వేగంగా జరుగు తుండడం పై డిఆర్డిఓ మేన శ్రీను, కమలా పూర్ ఎంపీడీవో గుండె బాబు, ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భం గా ఉ ప్పల్ గ్రామ సర్పంచ్ రమా, తహసిల్దార్ సురేష్ కుమార్, ఈజిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పైడిపాల రఘుచందర్ తల్లి మృతిపట్ల సంతాపం తెలిపిన జంగా రాఘవరెడ్డి..

**ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి**

మడికొండ మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్ తల్లి ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మర్యాద పూర్వకం గా పరామర్శించారు.

జంగా రాఘవరెడ్డి రఘుచందర్ ని కలిసి వారి తల్లి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆ భగవంతుడు మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుచరులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లిలో వైభవంగా నృత్య శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు



**ప్రత్యక్ష సాక్షి మెట్ పల్లి టౌన్ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కళానగర్ లోహాహానటరాజ నృత్య కళానిలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి నృత్య శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్‌హాహామైలారపు లింబాద్రిహాహామరియు 10వ వార్డు కౌన్సిలర్ నూనుగొండ నరేష్‌హాహాజ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు ప్రముఖ నృత్య గురువు మాస్టర్ భూపతి గౌడ్ గారి వద్ద శిక్షణ పొంది, భరతనాట్యం నేర్చుకున్న 35 మంది చిన్నారులు వేదికపై చేసిన అద్భుతమైన నృత్య ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది పిల్లల ప్రతిభను, సభను ఉద్దేశించి చైర్మన్ ప్రసంగిస్తూ ఇలాంటి శిక్షణా శిబిరాలు పిల్లల్లో దాగి ఉన్న కళలను వెలికితీయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అభినందించారు అద్భుత ప్రదర్శన చేసిన చిన్నారులకు బహుమతులు మరియు మెమెంటోలను ఘనంగా ప్రదానం చేయడం జరిగింది ఈ ముగింపు వేడుకలలో కళానగర్ వాసులు, పిల్లల తల్లిదండ్రులు మహిళలు మరియు కళాభిమానులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటర్ల జాబితా తయారీలో బూతు లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలి..

## కూడా చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పరకాల నియోజకవర్గ పరిధి లోని గుడేప్పాడ్ క్రాస్ రోడ్స్ లో గల ఎన్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణా కార్యక్రమం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టా త్మకంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య , హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్, మరియు టిపిసిసి పరకాల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ పులి అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీసీసీ అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై, బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే కాకుండా, తప్పు లు లేని ఓటరు జాబితా తయారీలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 25, 2026 నుండి ప్రారంభిం చబోయే 'ప్రత్యేక సమగ్ర సవరణ' గడువులను, నిబంధనలను కూలంకషంగా వివరించారు. జూన్ 25, 2026 నుండి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ కనీసం 3 సార్లు సందర్శిం చాలని. ఈ సమ యంలో బి.ఎల్.ఎ లు స్థానికంగా ఉంటూ ఎన్యూమ రేషన్ ఫారమ్ పంపిణీ మరియు సేకరణను నిరంతరం పర్యవేక్షిం చాలని అన్నారు.

జూలై 31, 2026న ముసాయిదా జాబితా విడుదలవుతుందని, ఆ జాబితాలో అర్హుల పేర్లు ఉన్నాయా లేదా అనేది బి.ఎల్.ఎలు తనిఖీ చేయాలని సూచించారు. జూలై 31, 2026 నుండి ఆగస్టు 30, 2026 వరకు కొత్త ఓటర్ల నమోదు (ఫారమ్-6), చిరునామా మార్పులు మరియు సవరణల (ఫారమ్-8) కొరకు దరఖాస్తు లను దాఖలు చేయడంలో ప్రజలకు సహాయం చేయాలని, అక్టోబర్ 01, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించబడు తుందని ఏజెంట్లకు డీసీసీ అధ్యక్షుల కీలక సూచనలు చేశారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నేరుగా జశీవతీం. వఎఱ.స్త్రశీఇ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా పూర్తి చేయవచ్చని, ఈ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లా లని సూచించారు. ఒకే ఓటరు ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాల లో నమోదు కాకుండా చూడటం, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించేలా బూత్ స్థాయి అధికారులకు సహకరించా లన్నారు. అక్టోబర్ 01, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి యువతీ యువకుడిని గుర్తించి ఫారమ్-6 ద్వారా ఓటరుగా నమోదు చేయిం చాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో పరకాల నియోజకవర్గ ముఖ్య నాయ కులు,జిల్లా కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com